


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com


TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 75 | 29-05-2026 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

# ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

## కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు

## ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్



తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్దాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

2 లో..



## జూన్ 2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

### ఎంపిలను కలిసి విన్నవించిన జెఏసి నేతలు

### ఆర్టీసీ విలీనంపై స్పష్టత కోరుతూ 1న ఇందిరాపార్క్ వద్ద దీక్ష

### తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రకటన

ఆర్టీసీ ఎన్నికల కంటే ముందుగానే జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రభుత్వం ప్రకటించాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి, ఎంపీ రఘురామ్‌రెడ్డిని జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.

2



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- చివరి ధాన్యం గింజవరకు కొంటాం
- మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి

మంచిర్యాల, అక్షరకలం ప్రతినిధి

తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. చివరి ధాన్యం గింజ వరకు ధాన్యం కొనుగోళ్లు చేస్తామని పేర్కొన్నారు. గురువారం చెన్నూరు మండలం బావురావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈసారి పంట దిగుబడి ఎక్కువగా వచ్చిందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. పెద్దపల్లిలో మూడు గోడౌన్స్ అలాట్‌మెంట్ చేశామని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. హామాలీల కొరతతో ధాన్యం కొనుగోలులో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. సింగరేణి నుంచి 40 లారీలు, మైనింగ్ శాఖ నుంచి 40 లారీలను కేటాయించామని అన్నారు. మొత్తం 80 లారీలతో త్వరలోనే రైతుల నుంచి చివరి గింజ వరకు ధాన్యం కొని మిల్లులకు తరలిస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ



2

### నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు

### భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం

### మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు.



## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

### భారీగా సైనిక సంపదను కోల్పోయిన రష్యా

### 5లక్షల మంది సైన్యం మరణించినట్లు వార్తలు

రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది.

2



## ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా

### ఎఫ్‌సిఐ ద్వారా ఎందుకు కొనరో చెప్పాలి

### బిజెపి నేతలపై మండిపడ్డ మంత్రి అడ్లూరి

ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గురువారం జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని మంత్రి అడ్లూరి సవాల్ చేశారు.

2

## ఎన్టీఆర్‌కు ప్రధాని మోడీ నివాళి

న్యూఢిల్లీ,



మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఓ పోస్టు పెట్టారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.



## పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా- ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హర్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి.

2



## ఎట్టకేలకు సిద్ధరామయ్య రాజీనామా

### గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత

### అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన

### జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి



2

కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్దరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది.

## జూన్ 2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

### ఎంపిలను కలిసి విన్నవించిన జెఏసి నేతలు

### ఆర్టీసీ విలీనంపై స్పష్టత కోరుతూ 1న ఇందిరాపార్క్ వద్ద దీక్ష

### తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రకటన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆర్టీసీ ఎన్నికల కంటే ముందుగానే జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రభుత్వం ప్రకటించాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి, ఎంపీ రఘురామ్‌రెడ్డిని జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి ఇటీవల ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు జరిగిన తరువాతనే విలీనం ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, యాదగిరి, బాబు, బుద్ద విశాల్, రవికిరణ్ పాల్గొన్నారు. ఇదిలావుంటే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా అపాయింటెడ్ డే ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సామూహిక దీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. యూనియన్ ఎన్నికలకు ముందుగా ఉద్యోగుల పక్రియ పూర్తి చేయాలని.. 2026 మే 1 నుంచి అపాయింటెడ్ డే ప్రకటించాలని టీజేఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. అపాయింటెడ్ డే కంటే ముందుగా యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించడంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్క్ వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్రకార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ప్రభుత్వంలో విలీనం కోరుకునే ఉద్యోగులంతా యూనియన్లకు అతీతంగా ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య కూడా మద్దతు ప్రకటించింది. యాజమాన్యం వద్ద పరిష్కారం కావాల్సిన 29 సమస్యలపై చర్చలు కొనసాగుతున్న సమయంలో ఎన్నికలకు వెళ్లడం వల్ల కార్మికులు నష్టపోతారని కార్మిక సమాఖ్య నాయకులు కె.రాజిరెడ్డి తెలిపారు. విలీనం అనంతరం యూనియన్లు కొనసాగితే ఎన్నికల అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. విలీనానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించే కమిటీలో ప్రతి యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అపాయింటెడ్ డే ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

### కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు

### ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు పక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సమీక్ష నిర్వహించామని అన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యంలో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

### భారీగా సైనిక సంపదను కోల్పోయిన రష్యా

### 5లక్షల మంది సైన్యం మరణించినట్లు వార్తలు

**మాస్కో, అక్షరకలం ప్రతినిధి**

రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి. మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55వేలమంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్‌బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల నుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్‌స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకోలేక పోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతుందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి.



# దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ

### నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు

### భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం

### మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబుల వెల్లడి



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని



రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై



మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

## పశ్చిమాసియాలో సడలని ఉద్రిక్తతలు

### అమెరికా దాడులకు ప్రతీకార దాడులు

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు శాంతి ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. అమెరికా- ఇరాన్ మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. హార్మూజ్ సమీపంలో అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ క్షిపణులు ప్రయోగించింది. అగ్రరాజ్య సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది. హార్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ సైనిక స్థావరాలపై అమెరికా దళాలు దాడులు చేశాయి. ఇది జరిగిన కాసేపటికే బందర్ అబ్బాస్ పోర్టు వద్ద కూడా పలుమార్లు పేలుడు శబ్దాలు వినిపించాయి. ఈ దాడులను ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ దురాక్రమణ చర్యగా అభివర్ణించింది. అమెరికా పదే పదే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని ఇరాన్ ఆరోపించింది. ఇలాంటి దురాక్రమణలు కొనసాగితే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అంతేగాక, తాజా దాడులకు ప్రతీకారంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్‌లను తాము లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. కానీ, అది ఎక్కడి స్థావరం అనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే తమ గగనతలంపైకి క్షిపణులు, డ్రోన్‌లు దూసుకొచ్చాయని కువైట్ దళాలు పేర్కొన్నాయి. వాటిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు వెల్లడించాయి.

## ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా

### ఎఫ్‌సిఐ ద్వారా ఎందుకు కొనరో చెప్పాలి

### బిజెపి నేతలపై మండిపడ్డ మంత్రి అడ్లూరి

**జగిత్యాల అక్షరకలం ప్రతినిధి**

ఉనికి కోసమే బీజేపీ నాయకుల రైతు భరోసా యాత్ర చేస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గురువారం జగిత్యాల జిల్లాలో మంత్రి అడ్లూరి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాలు పేరుతో దోచుకుంటున్నామని బీజేపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే భద్రాద్రి రాముడి ఆలయం ముందు మాట్లాడాలని మంత్రి అడ్లూరి సవాల్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ నాయకత్వం సరిగా లేకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ.. సీఎం రేవంత్‌రెడ్డితో కలసి పనిచేద్దామని అన్నారని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను తీసుకురావడంలో కేంద్ర మంత్రులు విఫలమయ్యారని విమర్శించారు. గోదావరి పుష్కరాలకు కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులను తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ చేశారు. ఇదిలావుంటే ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బక్రీద్ సందర్భంగా ధర్మపురిలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో మసీదులు, ఈద్గాల అభివృద్ధికి రూ.7 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతీయువకులు స్వయం ఉపాధి పొందడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో పదో తరగతి, ఇంటర్ పూర్తయిన యువతీయువకులకు స్వయం ఉపాధి కోసం రూ.2 లక్షల రుణాలు బ్యాంకు ద్వారా ఇప్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసక్తి కలిగిన యువత రుణాల ద్వారా స్వయం ఉపాధి పొందాలని మంత్రి కోరారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ ఛైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు ఉన్నారు.

## ఎట్టకేలకు సిద్ధరామయ్య రాజీనామా


### గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత

### అధిష్టానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన

### జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి

**బెంగళూరు,**

కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్దరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.



అక్షరకలం

## బక్రీద్ పండుగ నమాజ్ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీమతి సరిత తిరుపతయ్య .

**జోగులాంబ గద్వాల జిల్లా అక్షరకలం ప్రతినిధి**



ఈ రోజు బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రం లోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక నమాజ్ కార్యక్రమంలో సరిత తిరుపతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సౌభాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సరితమ్మని ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు మధుసూదన్ బాబు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలి...

**– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్....**



**మెదక్ /కొల్చారంమే 28( అక్షర కలం):-**

వేగంగా ధాన్యం అన్లోడింగ్ జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గోడౌన్ నిర్వాహకులను ఆదేశించారు.గురువారం కొల్చారం మండల వరిగుంతం గ్రామంలోని గోడౌను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన గిడ్డంగిని పరిశీలించారు.సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగిలో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ,భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ధాన్యం అన్లోడింగ్ త్వరగా జరగాలని, లారీలను, లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్లోడింగ్ లో హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

**డబ్బా ఇళ్లు కాదు..డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది**

**పొంగులేటి సవావల్‌పై కెటిఆర్ ప్రతిసవాల్**

**హైదరాబాద్,**



సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం‘ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రజాపక్షం వహించిన నేత ఎన్టీఆర్

**అమరావతి,**

మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం ఓ పోస్టు పెట్టారు. ’కథానాయకుడిగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకుని రాజకీయ జీవితంలోకి వచ్చి- ప్రజాపక్షం వహించిన దివంగత నేత ఎన్టీరామారావు గారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అందించిన సేవలు మరువలేనివి. ఎన్టీ రామారావు గారు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. రూ.2లకే కిలోబియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో పని చేశారు. ఆ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోంది’ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# లివర్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

**ఫ్యాటీ లివర్, హెపటైటిస్‌తో క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోంది**

**ముందస్తు పరీక్షలతో ప్రాణాలు కాపాడుకోవచ్చు**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్న క్యాన్సర్లలో లివర్ క్యాన్సర్ ఒకటిగా మారుతోందని యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీకి చెందిన ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ నవీన్ పోలవరపు పేర్కొన్నారు.ఈరోజు సంగారెడ్డి లో నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు..ఫ్యాటీ లివర్, హెపటైటిస్ బి, సి వైరస్‌లు, అధిక మద్యపానం వంటి కారణాలతో లివర్ దెబ్బతింటోందన్నారు. లివర్ డ్యామేజ్‌ను “సైలెంట్ కిల్లర్”గా అభివర్ణిస్తూ, కాళ్లు వాపులు, పొట్ట ఉబ్బరం, లివర్ క్యాన్సర్ వంటి లక్షణాలు బయటపడే వరకు చాలా మందికి వ్యాధి ఉన్న విషయం తెలియదన్నారు. అప్పటికే వ్యాధి ముదిరిపోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు.లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే క్రమం తప్పకుండా రక్తపరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయించుకోవాలని సూచించారు. హెపటైటిస్ బి, సి వైరస్‌లు చాలామందికి తెలియకుండానే శరీరంలో ఉండి క్రమేపీ లివర్‌ను దెబ్బతీస్తాయని తెలిపారు. ముందుగానే పరీక్షల ద్వారా గుర్తిస్తే వ్యాక్సినేషన్, చికిత్సలతో ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 2030 నాటికి హెపటైటిస్ నిర్మూలన లక్ష్యంగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఫ్యాటీ లివర్ నివారణకు కొలెస్ట్రాల్, డయాబెటిస్, థైరాయిడ్ సమస్యలను కూడా అదుపులో ఉంచుకోవాలని సూచించారు.అధిక మద్యపానం వల్ల ప్యాంక్రియాటైటిస్ వచ్చే ప్రమాదం ఉందని, ఇది ప్రాణాంతకంగా మారే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు. మద్యపానం తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం ద్వారా లివర్, ప్యాంక్రియాస్ దెబ్బతినకుండా కాపాడుకోవచ్చన్నారు.అనారోగ్యకరమైన ఆహార అలవాట్ల వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. మలవిసర్జనలో మార్పులు, మోషన్‌లో రక్తం పడటం, పొట్ట ఉబ్బరం వంటి లక్షణాలు రెండు వారాలకు మించి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.కొలనోస్కోపీ ద్వారా పేగుల్లోని పాలిప్స్‌ను ప్రారంభ దశలోనే గుర్తించి తొలగించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. పాశ్చాత్య దేశాల్లో కొలనోస్కోపీ అవగాహన పెరగడంతో పెద్దప్రేగు క్యాన్సర్ కేసులు గణనీయంగా తగ్గాయని వివరించారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ డాక్టర్ నవీన్ పోలవరపు మెడికల్ గ్యాస్ట్రో ఎంటెరాలజిస్ట్ , కార్పోరేట్ రిలేషన్స్ ఆఫీసర్ మహేష్, సంగారెడ్డి పాల్గొన్నారు.

## ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం...

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 28:**

ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. గురువారం జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. చెన్నూరు, కోటపల్లి ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తున్నందున జూన్ 15వ తేదీ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. 2022-23 లో 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఇప్పటివరకు 1



లక్ష 27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, జూన్ 6వ తేదీ వరకు 30 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మొత్తంగా దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడడం జరిగిందని, ఇసుక లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, చెన్నూరు మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ మండలంలో వచ్చే 3 రోజులలో ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములోనికి చెన్నూరు నుండి వచ్చే ధాన్యాన్ని అనుమతించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 70 శాతం ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, చెన్నూరు, కోటపల్లి మండలాలకు సంబంధించి ధాన్యం ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే నెల 7వ తేదీ నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**మందమర్రి, మే 28 అక్షర కలం:**

తెలంగాణలో మిలిటెంట్ దాడులు చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులను రెచ్చగొట్టే విధంగా బిఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంద తిరుమల్ రెడ్డి, టిపిసిసి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి సట్ల సంతోష్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ లు డిమాండ్ చేశారు. గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, టిబిజికేఎస్ కార్యవర్గ సమావేశంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ ఎంపీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పుడు ఉన్న వారికి అనుబంధ సంఘాల టిబిజికేఎస్ నాయకులను ఉపయోగించి, సింగరేణి కార్మికులను మభ్యపెట్టి, కారుణ్య నియామకాలతో కార్మికుల, సింగరేణి సొమ్మును కొల్లగొట్టి, కార్మికులను మోసం చేసిన ఘనత ఆ పార్టీ వారిదని ఆరోపించారు. చెన్నూరు నియోజకవర్గంలో టిఆర్ఎస్, టిబిజికేఎస్ నాయకులు ప్రజల కోసం, కార్మికల కోసం ప్రతిపక్ష నాయకులుగా ప్రభుత్వ వైఫల్యాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి కానీ నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా చేస్తూ, సస్యశ్యామలంగా ఉన్న రాష్ట్రాన్ని విధ్వంసం చేసే విధంగా వాఖ్యలు చేశారని విమర్శించారు. కార్మికులను భయాందోళనకు గురి చేసే విధంగా, ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపే విధంగా, కలిసి ఉన్న ప్రజాస్వామ్య, స్నేహ పూరిత ప్రజల మధ్య చిచ్చు పెట్టే విధంగా వ్యాఖ్యలు మంచిది కాదని, ఇటువంటి వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని మండి పడ్డారు. యువతను తప్పు దోవ పట్టిస్తూ, మద్యానికి బానిసలుగా చేసి, వారి రాజకీయ స్వలాభం కోసం యువతను వాడుకొని, వారి భవిష్యత్ ను నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత బిఆర్ఎస్ రాజకీయాలను గమనించాలని సూచించారు. సింగరేణి మందమర్రి ఏరియా జిఎం కార్యాలయాన్ని, హైదరాబాద్ సింగరేణి భవన్ లను కాల్చండి, అదేవిధంగా కేంద్ర, రాష్ట ప్రభుత్వ ఆస్తులైన రైల్వే లైన్లను కోసి వేయండని విద్వేషపూరిత మాటలను ప్రజా ప్రతినిధిగా బాల్క సుమన్ మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు.



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ, ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా చెన్నూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి శిక్షణ, జియాలజి ఫ్యాక్టరీల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, అధికారం కోల్పోయి, మతిస్థిమితం కోల్పోయి, మానసికంగా ప్రభుత్వం పై చేస్తున్న ఆరోపణలు సిగ్గు చేటు అని, ఒకసారి ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలని దానికి తమ వంతుగా కృషి చేస్తామని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా బాల్క సుమన్ తన పద్ధతి మార్చుకోకపోతే మరొకసారి చెన్నూరు నియోజకవర్గ ప్రజలు ఇంతకు ముందు చెప్పిన బుద్ధి, మరొకసారి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సోత్కు ఉదయ్, నాయకులు నేరువట్ల శ్రీనివాస్, ఎండీ పాషా, వీరన్న, బండి శంకర్, బేర వేణు గోపాల్, వనం నర్సయ్య, దుర్గం ప్రభాకర్, కొలిపాక సదానందం, సట్ల సంతోష్, బత్తుల సరిత, రాధ, సమత, మహిళా సీనియర్ నాయకురాలు పోచంపల్లి లక్ష్మీ, రెడ్డి ఐయులయ్య, నాయకులు ఎర్ర రాజు, తుంగపిండి శంకర్, ఆడెపు వేణు, సామెల్, మధు, సంపత్, రవి, రామ్, గాదె రాములు, నామిని ముత్తయ్య, రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, సాత్విక్, రాజు, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఇంచార్జీ చిప్పకుర్తి శశిధర్, సోషల్ మీడియా ఇంచార్జీ మూదరపు శేఖర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు

**మందమర్రి, మే 28 అక్షర కలం:**

పట్టణం, మండలంలో ముస్లీంలు గురువారం బక్రీద్ పండుగ వేడుకలను భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్, బక్రీద్ పండుగ పర్వదినాన ఈద్గాలో ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. కొన్ని ప్రత్యేక పరిస్థితులను మినహాయించి, ప్రతి సంవత్సరం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. పట్టణం, మండలంలోని పలు ప్రాంతాలతో పాటు మార్కెట్ ప్రాంతంలో గల ఆగ్ర మస్జీద్ ఈద్గా వద్ద ముస్లీంలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం మతపెద్దలు, ఆగ్ర మస్జీద్ ఇమామ్ అజాం ఆలీ లు మాట్లాడుతూ, బక్రీద్ పండుగ ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైందని త్యాగానికి, సేవకి ప్రతీకగా ముస్లీంలు జరుపుకునే పండుగ పవిత్రమైన పండుగల్లో ఒకటని తెలిపారు. బక్రీద్ పండుగనే ఖుర్బానీ పండుగ, ఈద్ అల్-అధా అని సైతం పిలుస్తారన్నారు. రంజాన్ పండుగ తర్వాత వచ్చే ఇస్లామిక్ క్యాలెండర్ లో ముఖ్యమైన నెలల్లో ఈ నెల ఒకటని తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం ఖలీలుల్లా కు ఒక్క రోజు నిద్రలో వచ్చిన కలలో అల్లాహ్ ఇబ్రహీం ఖలీలుల్లాను అత్యంత ప్రతీకరమైనది తనకు సమర్పించమని ఆదేశించడంతో, ఇబ్రహీం ఖలీలుల్లా అత్యంత భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో తన కుమారుడిని అల్లాహ్ కు సమర్పించేందుకు సిద్ధపడ్డగా, ఇబ్రహీం ఖలీలుల్లా విశ్వానికి మెచ్చిన అల్లాహ్ అతని కుమారుడికి బదులుగా ఒక్క గొర్రెను తనకు సమర్పించి, దాని మాంసాన్ని పేదలకు పంచమని ఆదేశించాడని, ఇబ్రహీం ఖలీలుల్లా భక్తికి, త్యాగానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లీంలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగ స్ఫూర్తికి, అత్యున్నత భక్తికి ప్రతీక అని, ఇస్లాంలో బక్రీద్ పండగకు ప్రత్యేక స్థానం ఉందని, పేదలకు సహాయం చేసే స్ఫూర్తిని బక్రీద్ పండుగ సూచిస్తుందని వివరించారు. భక్తి, త్యాగాలకు ప్రతీకగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని, తమకు కలిగిన దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిసిగిస్తుందని తెలిపారు. శాంతి, సహనం, దయ, కరుణ, ప్రేమ, ఐకమత్యం, మానవత్వానికి బక్రీద్ పండుగ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో ఫక్రుల్ హుదా, ఎండి కబీరుద్దీన్, హఫీజుద్దీన్, ఖాసీం, అజారుద్దీన్, చాంద్ పాషా, సర్వర్, మజారుద్దీన్, హనీఫ్, బబ్లు, పట్టణంలోని అగ్ర మజీద్ కమిటీ సభ్యులు, ముస్లీం మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపాల్సిందే !

దేశంలోకి నానాటికీ పెరుగుతున్న అక్రమ వలసలతో దేశ ఆర్థిక వ్యవస్థకు సావాల్‌గా మారింది. అలాగే దేశంలో అలజడులకు కారణమవుతోంది. పెరుగుతున్న జనాభాకు తోడు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్న వారి కారణంగా పలు రాష్ట్రాలు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నాయి. దేశంలో అస్థిరతకు కారణం అవుతున్నారు. ఓటర్లుగా ఉన్న విదేశీయులను మొన్నటి ఎన్నికలకు ముందు సర్ ప్రక్రియలో లక్షల్లో తొలగించారు. దీనిపై నాటి సిఎం మమతా బెనర్జీ నానాయాగీ చేశారు. అసలు ఎంతమంది ఉన్నారన్నదానికి లెక్కాపత్రం లేనంతగా ఇక్కడ అక్రమ వలసదారులు చేరిపోయారు. అమెరికాలో ట్రంప్ వచ్చాక నిర్దాక్షిణ్యంగా అక్రమ వలసదారులను తన్ఇన తరిమేశారు. ప్రపంచ దేశాలు నిరసనలు వ్యక్తం చేసినా ట్రంప్ పట్టించుకోలేదు. ఇది ఓ హెచ్చరికగా అన చర్యలు నిలిచాయి. ఇప్పుడు భారత్ కూడా అలాంటి చర్యలను కఠినంగానే తీసుకోక తప్పదు. ఈ క్రమంలో బెంగాల్లో అక్రమవలసదారులపై ప్రభుత్వం కోరడా ఝుళిపించింది.

ఇకపోతే అక్రమ వలసతకు చెక్ పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అక్రమ వలసలు, చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశంలో జరుగుతున్న అసహజ జనాభా మార్పులపై అధ్యయనానికి ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సమస్య భారతదేశ సార్వభౌమత్వా నికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, గిరిజన సమాజాల పరిరక్షణకు పెనుసవాలుగా మారడం తో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించి గత ఏడాది స్వాతంత్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ వాగ్దానం చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రకాశ్ ప్రభాకర్ నవోలేకర్ అధ్యక్షత వహించే కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి, జనగణన కమిషనర్ సభ్యులుగా ఉంటారని, హోంశాఖ సంయుక్త కార్యదర్శి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారని 'ఎక్స్'లో చేసిన పోస్టులో షా పేర్కొన్నారు. అక్రమ వలసలు, సరిహద్దుల్లో చొరబాట్లు, ఇతర అసాధారణ కారణాలతో దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులతో పాటు మత, సామాజికవర్గాల వారీగా అసాధారణ జనాభా మార్పుల సరళిని ఈ కమిటీ సమగ్రంగా విశ్లేషిస్తుందని తెలిపారు. ఈ సమస్యలకు అర్థవంతమైన, విధానపరమైన, కాలపరిమితితో కూడిన పరిష్కారాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తుందని అమిత్ షా తెలిపారు. ఇదిలా వుంటే బెంగాల్లో అక్రంగా తిష్టవేసిన వారు ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరారు. మమతా బెనర్జీ హయాంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడ్డవారు ఆధార్ కార్డులు, ఓటరు కార్డులు పొంది, స్థానికులనే సవాల్ చేసే స్థాయికి చేరారు. ఈ క్రమంలో కొత్తగా అధికారం చేపట్టిన సువేందు అధికారి నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అక్రమ వసలదారులను తరిమేసే పనులు చేపట్టింది. కొంచెం కఠినంగానే హెచ్చరించింది. తన్ని తరిమేసే వరకు ఆగకుండా పారిపోవాలని హెచ్చరించింది. ఈ క్రమంలో సరిహద్దులకు బంగ్లా అక్రమచొరబాటుదార్లు చేరుకుంటున్న దృశ్యాలు చూస్తున్నాం. దీనిని బట్టి ఎంతగా ఇక్కడ తిష్టవేశారో అర్థం చేసుకోవచ్చు. ఇదంతా జరుగుతున్న క్రమంలోనే బెంగాల్లో కొత్త ప్రభుత్వం కఠిన చర్యలు ఇప్పుడు అక్కడ అక్రమవసలదారుల గుండెల్లో దడపుట్టిస్తోంది. తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనేలోపే రాష్ట్రం విడిచి పారిపోవాలని చొరబాటుదారులను సీఎం సువేందు అధికారి తీవ్రంగా హెచ్చరించారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని, వారిని తీసుకెళ్లడం ఆ దేశ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైలుకు పంపవద్దని కూడా పోలీసులను ఆదేశించారు. అసలు మనం వారికి ఆశ్రయం ఎందుకివ్వాలి? వారికోసం మన దేశ వనరులను ఎందుకు వృథా చేసుకోవాలి? ఈ చొరబాటుదారులేమైనా మన అల్లుళ్లా?' అని సువేందు ప్రశ్నించారు. గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి నినాదంతో రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీ పౌరులను వెనక్కి పంపడానికి బెంగాల్ ప్రభుత్వం



చర్యలు చేపడుతోంది. బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో అక్రమ వలసదారులపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రాష్ట్రంలోకి అక్రమంగా చొరబడి.. చట్ట విరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యాల ను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఆయా జిల్లాల్లో నిర్బంధ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు పట్టుబడిన విదేశీయులు, దేశ బహిష్కరణకు గురైన వారు, జైలు నుంచి విడుదలై.. తమ తమ దేశాలకు వెళ్లేందుకు ఎదురు చూస్తున్న విదేశీ ఖైదీలను తక్షణమే నిర్బంధ కేంద్రాలకు తరలించాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర హోం శాఖ లేఖలు రాసింది. మొత్తంగా బెంగాల్లో ఏరివేత కారణంగా బీహార్, అసోం తదితర రాష్ట్రాల్లో వారు షెల్టర్ పొందకుండా చూడాలి. అక్కడి ప్రభుత్వాలు కూడా కఠినంగా వ్యవహరించాలి. అలాగే హైదరాబాద్‌లో తిష్టవేసిన రోహిగ్యాలను కూడా పట్టుకని పంపించాలి.

# ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకున్న మరికల్ మండల ముస్లిం సోదరులు ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,28)

నారాయణపేట: గురువారం మరికల్ మండల కేంద్రంలో బక్రీద్ పండుగ ఘనంగా నిర్వహించారు. ఉదయం సోమర్రా జామియా మజీద్‌లో పెట్టిన ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమానికి స్థానిక వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ప్రార్థన అనంతరం ముస్లింలు శాంతియుత రోగంగా నడిచిపోతూ నారాయణపేట రోడ్డుపై ఏర్పాటు చేసిన ఈద్ గాహ్ వద్ద చేరారు. ఈద్ గాహ్ వద్ద జరిగిన సమావేశంలో మజీద్ పరిధిలోని ఇమాములు మరియు సమాజ ప్రముఖులు బక్రీద్ పండుగ యొక్క పవిత్రత, పరస్పర త్యాగం మరియు సేవా భావన గురించి వివరంగా ప్రచారించారు. వారు పండుగను కేవలం ధార్మిక సందర్భమే కాకుండా సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరియు ఉపకార సంకల్పానికి వేదికగా చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రసంగంలో పేద మరియు ఆకలితో బాధపడుతున్నవారికి సహాయం చేయాలని, పర్వదినాన వారిలో దాతృత్వాన్ని పెంపొందించాలని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సమస్త భారతీయులు, ముఖ్యంగా స్థానిక



ప్రజలు పరస్పర సఖ్యతతో, ఆనందంతో జీవించాలని భక్తిపూర్వకంగా ప్రార్థించారు. ప్రధాన ప్రార్థనలు ముగియగాక ప్రతి ఒక్కరు పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు పంచుకున్నారు. కార్యక్రమంలో పిల్లలు, యువత, వృద్ధ వర్గాలు సకలంగా పాల్గొనడంతో ఘనోత్సవం మరింత కూడా ప్రత్యేకంగా మారింది. స్థానిక నాయకులు, ముస్లిం సమాజ ప్రాంతీయ ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సమితులుండి పండుగ నిర్వహణలో సహకారం తెలిపారు. సంఘటితంగా చేపట్టిన నియమావళుల ప్రకారం సామాజిక దూరం, నిర్మలతను పాటిస్తూ ఆవశ్యకత–శుభాకాంక్షల మేరగా కార్యక్రమాలు ముగించబడ్డాయి. స్థానిక ప్రజలంతా ఈ వేడుకను సామరస్య, సౌభ్రాతృత్వం మరియు పరిశుభ్రతకు ప్రతీకగా భావించారు. పండుగ సందర్భంగా మునిసిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్‌లు వాహన నియంత్రణ, ప్రజా భద్రత కోసం మద్దతుగా ఉండటంతో కార్యక్రమం సజావుగా, శాంతియుతంగా సాగింది. తద్వారా మరికల్ మండలంలో బక్రీద్ పండుగ ఒక బహుమూల సామాజిక సంఘటనగా నిలిచింది.

## మరికల్ మండలంలో బక్రీద్ పండుగ వైభవం:



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 28)

మరికల్ మండల కేంద్రంలో, గురువారం బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, నారాయణపేట రోడ్డుకు వెలసిన ఈద్గాహ దగ్గర బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రత్యేక ప్రార్థన అనంతరం ఆదర్శ మిత్రత్వం మరికల్ మండల కేంద్రంలో బక్రీద్ పండుగ రోజు యూసఫ్, మరియు,మహబూబ్ పాషా, లు ,అనే మిత్రులు అద్భుతంగా నిలిచారు. ప్రతి పండుగకు ఒకే దగ్గర ఉంటూ, కలిసిమెలిసి గడిపడం వీరి ప్రత్యేకత. వీరు ఆదర్శప్రాయంగా పండుగ జరుపుకున్నారు. "నిజంగా మిత్రులు అంటే ఇలా ఉండాలి" అనే సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. ఈవిషయం అక్షర కలం విలేకరి సయ్యద్, వీరి ఈద్‌గా ఫోటోను తన కెమెరాలో బంధించారు. బక్రీద్ పండుగ శుభాకాంక్షలు. తెలియజేసుకుంటూ కనిపించిన ఆ ఫోటో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ మిత్రుల మిత్రత్వం అందరికీ స్ఫూర్తిగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పండగ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ చాలా అద్భుతంగా కనిపించారు. వీరి స్నేహం మనందరికీ ఆదర్శప్రాయంగా కావాలని కోరుకుందాం, మీరు ఇలాగే కలిసిమెలిసి జీవితాన్ని అద్భుతంగా సాధించాలని వేడుకుందాం.

## నారాయణపేట జిల్లాలో బక్రీద్ ప్రశాంతంగా బక్రీద్ పండగ వేడుకలు ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే,28)

బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బంది. డిఎస్పి మహేష్ నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు. డిఎస్పీ తో పాటు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, కృష్ణ చైతన్య , తది తరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా ఈద్గాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు.....

**– నవాబ్‌పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు....**

మెదక్ /కొల్చారం మే 28(అక్షర కలం):-

బక్రీద్ పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలోని నవాబ్‌పేట్, గాంధీనగర్ ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పరిశీలించారు. పండుగ ప్రశాంత వాతావరణంలో జరగాలని పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నవాబ్‌పేట్ ఈద్గా వద్ద అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ పర్యవేక్షణలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఈద్గాల పరిసర ప్రాంతాల్లో పోలీసు పికెటింగ్, మొబైల్ పెట్రోలింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు చెప్పారు. పండుగ సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ కోరారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీసు సిబ్బందికి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజలు నిర్భయంగా పండుగ జరుపుకునేలా పోలీసు శాఖ అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని ఎస్పీ డి.వి.



శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారి వెంట డియస్పి ప్రసన్న కుమార్, సీఐ లు మహేష్, సందీప్ రెడ్డి, ఎసై లు సిబ్బంది ఉన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు...- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్......

మెదక్ /కొల్చారం మే 28(అక్షర కలం):-

ముస్లిం సోదరులకు త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీక బక్రీద్ (ఈద్–ఉల్–అజ్హా) గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకుని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ముస్లిం సోదరీ, సోదరీమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు. తమకు



కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రజలు, రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి, సుఖసంతోషాలతో అష్టశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరారు.

## రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసింది.

**అకాల వర్షానికి తడిసి,మొలకెత్తిన వడ్లను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**



జోగులాంబ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో మొన్న కురిసిన అకాల వర్షానికి తడిసి,మొలకెత్తిన ధాన్యాన్ని(వడ్ల) ను పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు పరిశీలించి,రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రైతులు ఎన్నో ఆశలతో తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే అక్కడ రోజుల తరబడి పంటను రోడ్లపైనే పడేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఇదే సమయంలో అకాల వర్షాలు కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన వడ్లు పూర్తిగా తడిసి మొలకెత్తాయని,రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు. కష్టపడి పండించిన పంట కళ్లముందే నాశనం అవుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు... పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే గన్ని బ్యాగులు,హమాలి,లారీలు లేక రోజులు తరబడి కేంద్రాల్లో రైతులు పడికాపులు కాసే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు....రైతులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులకు కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గత 25 రోజుల నుంచి వడ్లను కొనుగోలు కేంద్రంలో ఉంచిన, మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో కర్ణాటక రాష్ట్రం రాయచూర్ రైస్ మిల్ ప్రైవేట్ దళారులకు రైతులు వడ్లు అమ్ముకుంటున్నారు...రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వడ్లు కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షానికి రైతులు తీవ్ర నష్టపోయారని ఆరోపించారు. అకాల వర్షానికి తడిసి, మొలకెత్తిన వడ్ల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ జనార్ధన్ రెడ్డి, శేఖర్ నాయుడు,చక్రీధర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్,రాముడు, పూడూరు రఘు నాయుడు,రమేష్, డ్యామ్ శ్రీను,రాము,వినయ్,తిమ్మప్ప, హరి కృష్ణ, మధు,మోహన్,భాస్కర్,నాగరాజు,కృష్ణ,రాజు,మహేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..


## గద్వాల జిల్లా కేంద్రంలోని డీకే బంగ్లాలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా ప్రశిక్షణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

జోగులమ్మ గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రశిక్షణ ఇంచార్జ్ అయ్యంగారి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ..జిల్లా ప్రశిక్షణ కార్యక్రమం జూన్ 4,5వ తేదీలలో ఎస్ వి ఈవెంట్ హాల్ లో ఉంటుంది. ఈ ప్రశిక్షణా శిబిరం 4వ తేదీ ఉదయం 7:00 గంటలకు ప్రారంభమై 5 తేదీ సాయంత్రం 5:00గంటల వరకు ఉంటుందని అన్నారు.. శిక్షణ శిబిరంలో మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ గారు, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, బిజెపి నాయకులు 200 మంది హాజరవుతారని అన్నారు.. ఈ శిబిరంలో 11 అంశాలు శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.. బిజెపి పార్టీలో ప్రతి 3సంవత్సరాలకు జాతీయ స్థాయి, జిల్లాస్థాయి, మండలాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం ఒక బీజేపీ పార్టీకే సాధ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర్ పాషా,జిల్లా ప్రశిక్షణ ప్రబారి రామచంద్ర రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు ల్,జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే , కేకేరెడ్డి ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ జిల్లా మహిళ మోర్చా సమత గౌడ్,కౌన్సిలర్ చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట





# ఫిల్ సాల్ట్ కమ్‌బ్యాక్‌పై సస్పెన్స్!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంగళవారం జరగబోయే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. గాయం కారణంగా లీగ్ దశలో చాలా మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ అవైలబిలిటీపై ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ స్పందించాడు. వేలి గాయానికి లండన్ లో ట్రీట్‌మెంట్ చేయించుకుని ఇండియాకు తిరిగొచ్చిన సాల్ట్ ప్రస్తుతం ఫిట్‌గా ఉన్నాడని, ప్రాక్టీస్ సెషన్స్ లో పాల్గొంటున్నారని చెప్పాడు. అయితే తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదని, మ్యాచ్ టైమ్‌లోనే నిర్ణయం తీసుకుంటామని పాటిదార్ స్పష్టం చేశాడు. లీగ్ లో సాల్ట్ ప్లేస్ లో వచ్చిన జేకబ్ బెథెల్ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఓపెనర్‌గా వచ్చిన వెంకటేష్ అయ్యర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ప్రీ-మ్యాచ్ ప్రెస్ మీట్ లో రజత్ పాటిదార్ మాట్లాడుతూ, ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోనూ 200 ప్లస్ స్కోర్లు నమోదు అవుతుండటంతో బౌలర్లు మనుగడ సాగించడం చాలా కష్టంగా మారుతోందని అంగీకరించాడు. ఇప్పుడున్న రోజుల్లో 220 నుండి 250 పరుగుల స్కోర్లు కూడా సురక్షితం కాకపోవడం ఫాస్ట్ బౌలర్లకు పెద్ద ఆందోళనకరమైన విషయమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం పిచ్‌లు అన్నీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు బౌండరీలు చిన్నగా ఉండటం, మంచు ప్రభావం చూపడం బౌలర్లకు పెద్ద సవాల్‌గా మారాయని చెప్పాడు. బౌలర్లు చిన్న తప్పు చేసినా బ్యాటర్లు సిక్సర్లుగా మారుస్తున్నారని, అయితే అందుబాటులో ఉన్న కండిషన్స్ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికే తాము ట్రై చేస్తామని పేర్కొన్నాడు. పిచ్ ఎలా ఉండాలనేది తమ చేతుల్లో లేదన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుండి అహ్మదాబాద్‌కు మార్చడంపై రేగిన వివాదం గురించి అడిగిన ప్రశ్నకు పాటిదార్ చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. ఈ షిఫ్టింగ్ అనేది తన కంట్రోల్ లో లేని విషయమని , అహ్మదాబాద్ స్టేడియం ఒక చారిత్రాత్మక ప్రదేశమని, ఫైనల్ ఎక్కడ జరిగినా తమ పూర్తి ఫోకస్ కేవలం మ్యాచ్ గెలిచి ఫైనల్ కు చేరడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు. మితిమీరిన టికెట్ రిక్వెస్ట్‌లు, లోకల్ పొలిటికల్ కాంప్లికేషన్స్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యల కారణంగానే బీసీసీఐ టైటిల్ పోరును అహ్మదాబాద్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. లీగ్ దశలో ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ రెండు జట్లు సమానమైన పాయింట్లతో టేబుల్ లో టాప్-2లో నిలిచాయి. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించడం కోసం జరగబోయే ఈ పోరులో రెండు సమ ఉజ్జీ టీమ్స్ తలపడబోతున్నాయని పాటిదార్ అభివర్ణించాడు. ఈ సీజన్ లో ఇరు జట్లు అద్భుతమైన పర్ఫార్మెన్స్ చూపించాయని చెప్పాడు. మంగళవారం జరిగే మ్యాచ్ రోజున ఏ టీమ్ అయితే తమ ప్లాన్స్ ను గ్రౌండ్ లో పక్కాగా ఇంప్లిమెంట్ చేస్తుందో, అలాగే మ్యాచ్ ప్రెజర్‌ను తట్టుకుని ప్రశాంతంగా ఒత్తిడిని అధిగమిస్తుందో ఆ జట్టునే విజయం వరిస్తుందని రజత్ పాటిదార్ ధీమా వ్యక్తం చేశాడు.

# ఎవరు గెలిచినా వాళ్లకు రెండో కప్పు

తొలి క్వాలిఫయర్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- గుజరాత్ టైటాన్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇక బుధవారం ఎలిమినేటర్? మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్-రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడనున్నాయి. అయితే ఈసారి ప్లేఆఫ్స్?కు అర్హత సాధించి జట్ల మధ్య ఓ ఆసక్తికర పాయింట్ ఉంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, సన్?రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లు ఈ లీగ్?లో టాప్? 4లో నిలిచి ప్లేఆఫ్స్?కు దూసుకొచ్చాయి. ఇక టోర్నీలో ఛాంపియన్?గా నిలిచేందుకు అన్ని జట్లు తీవ్రంగా సన్నద్ధం అవుతున్నాయి. అయితే ఇక్కడే ఓ ఆసక్తికర పాయింట్ దాగి ఉంది. ఈ నాలుగు జట్లలో ఏ ఫ్రాంచైజీ నెగ్గినా, ఐపీఎల్ టైటిల్?ను రెండోసారి దక్కించుకున్న టీమ్?గా నిలుస్తాయి. అంటే గడిచిన 18 సీజన్లలో ఈ నాలుగు జట్లు ఆయా సీజన్లలో విజేతలుగా నిలిచాయన్నమాట!ఐపీఎల్ ప్రారంభ సీజన్? 2008లోనే రాజస్థాన్ అద్భుతం చేసింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక




## సినిమా

CINEMA

# ముదిరిన డాన్-3 వివాదం

'ధురంధర్' రెండు భాగాలతో సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుని కొన్ని రోజులుగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు రణ్‌వీర్. ఇప్పుడు ఆయన మరోసారి వార్తల్లో నిలిచారు. కొన్ని రోజులుగా చర్చనీయాంశమైన 'డాన్ 3' వివాదం ఇప్పుడు ముదిరింది. ఏకంగా ఈ అగ్ర హీరోపై బ్యాన్ విధించే పరిస్థితికి వచ్చింది. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ తర్వాత డాన్ పాత్రను పోషించాల్సిన రణ్‌వీర్‌పై 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) మూడేళ్ల పాటు నిషేధం విధించింది. దీంతో ఆయన హాట్ టాపిక్‌గా మారారు. 2023లో ఫర్హాన్ అక్తర్ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్ హీరోగా 'డాన్ 3'ని అధికారికంగా ప్రకటించింది. అప్పుడే ప్రమోషనల్ వీడియోను విడుదల చేసి పెద్ద సంచలనం సృష్టించింది. అయితే సినిమా తీయడంలో కొంత ఆలస్యం కావడం.. స్క్రిప్ట్‌లో సమస్యలు తలెత్తడంతో రణ్‌వీర్ ఈ చిత్రం నుంచి వైదొలిగినట్లు వార్తలు వచ్చాయి. రణ్‌వీర్ తన డాన్ పాత్రను మరింత డార్క్, హింసాత్మకంగా చూపించాలని కోరుకున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఫర్హాన్ అక్తర్ పాత్రను మార్చడానికి నిరాకరించడంతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. షూటింగ్ షెడ్యూల్ ఆలస్యం కావడంతో రణ్‌వీర్ అసహనం వ్యక్తంచేస్తూ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగినట్లు బాలీవుడ్ కథనాలు పేర్కొన్నాయి. 'డాన్ 3' నుంచి తాను వైదొలిగిన తర్వాత దర్శకుడు ఫర్హాన్ అక్తర్‌కు రణ్‌వీర్ రూ.10కోట్లు ఆఫర్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అలాగే తన తదుపరి చిత్రం 'ప్రళయ్'లో అక్తర్ నిర్మాణసంస్థకు వాటా ఇవ్వడానికి కూడా ఈ హీరో అంగీకరించారని టాక్ వినిపించింది. అయితే దీనిపై ఎవరూ అధికారికంగా స్పందించలేదు. ఒకవైపు ఈ వార్తలు వస్తోన్న తరుణంలోనే ఈ వివాదంపై ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రణ్‌వీర్ సింగ్‌పై రూ.45 కోట్ల నష్టపరిహారం కోరుతూ లీగల్ నోటీసు జారీ చేసింది. దీంతో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్'(ఎఫ్‌డబ్ల్యూఐసీఈ) రణ్‌వీర్‌పై మూడేళ్లు నిషేధం విధించింది.

# కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య




ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై యలొలికించారు. అయితే, ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఐశ్వర్య ఫొటోను తన ఇన్‌స్టాలో షేర్ చేసిన కంగన అద్భుతంగా ఉన్నారని ప్రశంసించారు. 'ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. వారి ఇష్టానికి, సౌకర్యానికి తగినట్లు ఉంటాయి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎటువంటి వివరణ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. కేన్స్‌లో ఐశ్వర్య అద్భుతంగా ఉన్నారు. ఆమెను మరేదైనా స్టైల్‌లో చూడాలనుకునే వారు మొదట మీ దగ్గర ఏముందో ప్రపంచానికి చూపించవచ్చు కదా?.. అయినా.. రెడ్‌కార్పెట్‌పై ఎప్పుడూ యువ నటీమణులే ఉండరు. ఇలా 50 ఏళ్లలో ఉన్నవారు కూడా మెరుస్తారు. వారిని చూడడం మీకు అలవాటు లేకపోతే ఇకనైనా అలవాటు చేసుకోండని తన పోస్ట్‌లో కంగనా రాసుకొచ్చారు. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్‌లోని కేన్స్‌లో మే 12 నుంచి 23 వరకూ సందడిగా జరిగింది. ప్రముఖ డిజైనర్ అమిత్ అగర్వాల్ ప్రత్యేకంగా రూపొందించిన 'లుమినారా' అనే డీప్ సెర్-బ్లూ గౌన్‌లో ఐశ్వర్య రెడ్ కార్పెట్‌పై నడిచి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. రెండోరోజు వైట్ డ్రెస్‌తో ఫొటోలకు పోజులిచ్చారు.

# రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం అదనపు ఆకర్షణ

## రామాయణ విదేశీయులను కూడా ఆకర్శించడం ఖాయం

హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం 'రామాయణ్'పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఏఆర్ రెహమాన్ అన్నారు. దాదాపు 4000 కోట్ల బ్జడెట్‌తో నమిత్ మల్హోత్ర ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ గొప్ప ఇతిహాసం గురించి ప్రపంచానికి తెలియాలన్నదే నిర్మాతగా ఆయన ఆకాంక్ష. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్‌తోపాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా పని చేస్తున్నారు. ఆయనతో కలిసి పనిచేయడం గురించి తాజా ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడారు. 'సంగీత ప్రపంచంలో ఆయనది విభిన్నమైన శైలి. మాది గొప్ప స్నేహం. మన దేశానికి, సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. జిమ్మర్‌ను ఈ కథలోకి తీసుకురావడం అంటే ఆయన్ను ప్రపంచ వేదికపై ఒక అంబాసిడర్‌లా నిలబెట్టడమే. ఆయన వల్ల విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. ఒక భారతీయ సినిమాకు హన్స్ జిమ్మర్ ఎలాంటి సంగీతాన్ని అందించారో చూడాలనే ఎగ్జైట్‌మెంట్‌తో ఫారినర్స్ సైతం థియేటర్లకు వస్తారు. అలాంటి గొప్ప కళాకారుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. అలాగే నా కెరీర్‌లోనే ఇదిఅతిపెద్ద చిత్రాల్లో ఒకటి. కథ పరంగానే కాదు అన్నివిధాలా ఇది ఆడియన్స్‌ను అలరిస్తుంది. ఈ సినిమా కోసం ఉపయోగిస్తున్న లేటెస్ట్ టెక్నాలజీ సినిమాను నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళ్తుంది. దీని ట్రైలర్ త్రీడీలో చూశాను. అద్భుతంగా ఉంది. ఇండియాలోనే కాకుండా గ్లోబల్ స్థాయిలో ఈ తరహా చిత్రాన్ని చూడలేదు. త్రీడీ విజువల్స్, మ్యూజిక్ ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఇది భారతదేశంలో రూపొందిన అద్భుతమైన చిత్రాలలో ఒకటిగా నిలుస్తుంది' అని రెహమాన్ అన్నారు. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతోంది. మొదటి పార్టు ఈ ఏడాది దీపవళికి విడుదల కానుంది. ఇందులో యశ్ రావణాసురుడిగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా కనిపించనున్నారు.






అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చింతపల్లిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**అక్షరకలం దేవరకొండ**

మతసామరస్యానికి, పవిత్రతకు బక్రీద్ పండుగ ఒక గొప్ప ప్రతీక అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ముస్లింల పవిత్ర పండుగ అయిన ఈద్ అల్-అధా (బక్రీద్) పర్వదినాన్ని పురస్కరించుకొని, చింతపల్లి మండల కేంద్రంలోని ఈద్గా వద్ద గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు మాట్లాడుతూ..."త్యాగం, ప్రేమ, దయ, సహనం అనే మహత్తర విలువలను సమాజానికి చాటిచెప్పే పండుగ బక్రీద్. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఒక్కరి ఇంట ఆనందం, శాంతి, ఐక్యతలను నింపాలి. భగవంతుడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆరోగ్యం, సంతోషం, ఆర్థిక అభివృద్ధి కలగాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలంతా మతసామరస్యంతో, అన్నాదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని కోరారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు, ప్రజలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకతో ఈద్గా పరిసరాల్లో పండుగ వాతావరణం మరింత సంతరించుకుంది.

# జూన్ 2నాటికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ

## కలెక్టర్, ఎమ్మెల్యే సమీక్ష





**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

మిర్యాలగూడ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ గుమస్తాల కాలనీతో పాటు, తిప్పర్తి మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.?జూన్ 2వ తేదీన లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయనున్న నేపథ్యంలో, ఈ నెల 30వ తేదీలోగా అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, విద్యుత్ (కరెంట్, ఫ్యాన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్లు) పనులను త్వరగా పూర్తి చేయాలి. కిటికీలకు గ్లాసులు, బాత్రూములు, డోర్లు, పెయింటింగ్స్, గదుల శుభ్రతను పరిశీలించాలి.? పార్కులు, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో పాటు సానిటేషన్, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలి. ఇళ్ల నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని కాంట్రాక్టర్లను, అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీఓ రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, హౌసింగ్ డీఈ శ్రీనివాస్, పంచాయతీ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలభిషేకం

**ఆత్మకూరు (ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ మరియు సిబ్బందికి ప్రతినెల ఒకటవ తేదీకి జీతాలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. సర్వేపల్లి సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సరైన సమయానికి జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇబ్బందులను అర్థం చేసుకొని పెద్ద మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు ఇస్తామని ప్రకటించడంతో చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## నల్లగొండ ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

## ముస్లింల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని వెల్లడి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**






త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గురువారం నల్లగొండ పట్టణంలో మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గా లోముస్లింల ప్రార్థన అనంతరం వారిని కలిసి బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం, మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి అన్నారు.బక్రీద్ పవిత్ర పండుగ అని,బక్రీద్ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని, ఆ స్ఫూర్తి మరింత బలపడాలని మంత్రి ఆకాంక్షించారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించామని, విద్య మరియు ఉపాధి రంగాలలో అవకాశాలు అందించామని తెలిపారు. ముస్లింల కోసం పట్టణ ప్రాంతాల్లో షాదీఖానాల నిర్మాణం చేపడతామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో కూడా అవకాశాలు కల్పించామని తెలిపారు.నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా ఎలాంటి మత ఘర్షణలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో జీవిస్తున్నారని అన్నారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, ప్రజా ప్రభుత్వం అందరికీ సంక్షేమాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఘర్షణలు లేకుండా ప్రజలంతా ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ త్యాగం మరియు సేవా మార్గాన్ని గుర్తు చేసే పండుగ బక్రీద్ అని అన్నారు. ముస్లిం ల కు ఆయన బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ శరత్



చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్. వై. అశోక్ రెడ్డి, ఏఎస్పి రమేష్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

## ప్రతిపక్షాల రాజకీయాన్ని నమ్మొద్దు

## రైతాంగానికి మంత్రుల పిలుపు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. గురువారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అలాగే రామాజీపేటలోని ఎఫ్‌సీఐ గోదాములను రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రులతో పాటు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ప్రస్తుత రబీ సీజన్‌లో తెలంగాణ రైతాంగం సాధించిన దిగుబడి, ప్రభుత్వం జరిపిన కొనుగోళ్లు ఒక సరికొత్త రికార్డుగా నిలిచాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు అనుకూల విధానాల



వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు.

**57 లక్షల మెట్రిక్ టన్ను ల ధాన్యం కొనుగోలు...**

నేటికీ 57 లక్షల మెట్రిక్ టన్నుల దాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.10,097 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. మాది పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వం. కొనుగోళ్లలో పూర్తి పారదర్శకతను పాటిస్తున్నాం. కేవలం రాజకీయ ఉనికి కోసమే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయి. రైతులెవరూ వారి ఉచ్చులో పడొద్దని మంత్రులు స్పష్టం చేశారు.

**తడిసిన ధాన్యానికి భరోసా**



ఇటీవలి వాతావరణ మార్పుల వల్ల తడిసిన ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రులు భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తోంది. సేకరించిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టారు.రైతులకు నష్టం కలిగించే ఏ ఒక్క చర్యను కూడా ప్రభుత్వం సహించబోదని మంత్రులు తేల్చి చెప్పారు.?రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సన్నద్ధంగా ఉందని, ఎలాంటి అపోహలను నమ్మవద్దని ఈ సందర్భంగా వారు తెలంగాణ రైతాంగానికి పిలుపునిచ్చారు.

# భువనగిరిలో ఘనంగా బక్రీద్ వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**



భువనగిరి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ఈద్గాలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు సామూహిక నమాజులు చేసి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, సీనియర్ అడ్వకేట్ ఎం.ఎ. రహీం, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 45 రోజులైనా ధాన్యం కొనరా?

## ఎన్.రాంచందర్ రావు ఆగ్రహం

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో కన్నీరు పెడుతున్న రైతాంగం

## రైతు గోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో మండిపడ్డ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

**అక్షరకలం దేవరకొండ**

రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే నేడు రైతులు కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తీవ్రంగా విమర్శించారు. 'రైతు గోస-బీజేపీ భరోసా' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా చింతపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన వడ్ల కుప్పలను పరిశీలించి, అక్కడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు వడ్లు, మక్కలను కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి 45 రోజులు గడుస్తున్నా, ఇంతవరకు కొనుగోళ్లు ప్రారంభించకపోవడం అత్యంత విచారకరమన్నారు. ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లలో ఆలస్యం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.

**-సీఎం ఉన్నది ఢిల్లీకి చక్కర్లు కొట్టడానికేనా?**

రాష్ట్రంలో రైతాంగం ఇంతలా అల్లాడుతుంటే ముఖ్యమంత్రికి పట్టకపోవడంపై రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్నది రాష్ట్ర రైతులను ఆదుకోవడానికా.. లేక ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టడానికేనా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ప్రతి గింజనూ తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ పోరాటాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్, గంగిడి మనోహర్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం-రాష్ట్ర మంత్రుల భరోసా





**అక్షరకలం యాదాద్రి భువనగిరి**

తెలంగాణలో రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, చివరి గింజ వరకు ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారు. గురువారం భువనగిరి కలెక్టరేట్‌లో జరిగిన ధాన్యం కొనుగోళ్ల సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. తడిసిన ధాన్యానికి మద్దతు ధర: అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా కూడా మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. రూ. 11 వేల కోట్ల చెల్లింపులు: యాసంగి పంటకు సంబంధించి ఇప్పటికే రూ.11 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రుతుపవనాలు వచ్చేలోపే ధాన్యాన్ని మిల్లులకు చేర్చాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అవసరమైతే ఇసుక లారీలను కూడా వినియోగించాలన్నారు. ఊహించిన దానికంటే ఎక్కువ దిగుబడి రావడం వల్లే స్వల్ప ఆలస్యం జరుగుతోందని, దీనిపై ప్రతిపక్షాలు రాజకీయ యాత్రలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ?ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు- సీతారాములు, సుధాకర్ రెడ్డి



**అక్షరకలం నల్గొండ**

చర్లపల్లి మాజీ సర్పంచ్, మండల వైస్ ఎంపీపీ కామ్రేడ్ వంగరి సత్తయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి అనారోగ్యంతో మరణించిన సత్తయ్య పార్థివదేహానికి గురువారం ఉదయం వారు ఎర్రజెండా కప్పి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్తయ్య సుమారు 70 సంవత్సరాల పాటు పేదల కోసం, దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం పోరాడిన మహాయోధుడని కొనియాడారు. చర్లపల్లి సర్పంచ్‌గా, ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధికి ఆయన ఎనలేని సేవలు అందించారని, పేదలకు భూములు, ఇళ్లు ఇప్పించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయడమే సత్తయ్యకు నిజమైన నివాళి అని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, ఊట్కూరు నారాయణరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అవుట రవీందర్, దండెంపల్లి సరోజ, గంజి రాజేష్, సత్తయ్య కుమారుడు వంగరి రమేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలన



**అక్షరకలం నల్గొండ**

విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలతో మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర పభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తోందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఆయన మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామీణ ప్రాంతంలో ఈ పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఒకే చోట సుమారు 2600 మంది విద్యార్థులు చదువుకునేలా ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాలమైన ఆటస్థలం, ఆధునిక తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డైనింగ్ హాల్ వంటి అన్ని వసతులకు అనుకూలంగా ఉండే స్థలాన్ని ఎంపిక చేసి, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీఓ రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో ముమ్మరంగా రబీ ధాన్యం కొనుగోళ్లు - కలెక్టర్ చంద్రశేఖర్

**అక్షరకలం నల్గొండ**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. గురువారం నాటికి జిల్లాలో 1,682.74 కోట్ల రూపాయల విలువైన 7 లక్షల 4,372 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నెలాఖరు నాటికి కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిగా పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 459 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఇప్పటికే కొనుగోళ్లు పూర్తయిన 217 కేంద్రాలను మూసివేశారు. ప్రస్తుతం 247 కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. కేంద్రాలకు వచ్చిన 7,42,529 మెట్రిక్ టన్నుల ధాన్యంలో, 6,90,171 మెట్రిక్ టన్నులను ఇప్పటికే మిల్లులకు తరలించారు. 5,49,974 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్రక్ షీట్లు జనరేట్ అవ్వగా, 5,78,979 మెట్రిక్ టన్నుల ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ పూర్తయింది. ? ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటివరకు 1,313.89 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు



తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొనుగోలు చేసి, బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపిస్తున్నామని.. ధాన్యం విక్రయం విషయంలో రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభకు జర్నలిస్టులు తరలిరావాలి



**అక్షరకలం నల్గొండ**

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జూన్ 3వ తేదీన నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆసంఘం నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు జిల్లా యాదయ్య, ప్రధాన కార్యదర్శి కత్తుల యాదగిరి లు పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే సమావేశంలో వారు మాట్లాడుతూ.. నల్లగొండ డివిజన్‌లో చేపట్టిన సభ్యత్వ నమోదు ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,చిన్న పత్రికల జర్నలిస్టులు,ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు.జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, గృహ నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందేలా యూనియన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి ఈ జిల్లా మహాసభ వేదిక కానుందని ఈ మాసభకు మహాసభకు లినకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి,టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామ నారాయణ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.ప్రభాకర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.సమావేశంలో సంఘం నాయకులు చింత యాదగిరి, తెల్గమల్ల దశ రథ్, బోగారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సంఘం సభ్యత్వం అందజేశారు.

## మూల యాదవ రెడ్డికి ఘన నివాళి



**చౌటుప్పల్,(అక్షర కలం):**

తిరుమలగిరి పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల వెంకట్ రెడ్డి, తండ్రి మూల యాదవ రెడ్డి ఇటీవల మరణించారు.ఈ నేపథ్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.

## వీర్ సావర్కర్ దేశభక్తి స్ఫూర్తిదాయకం

**మందమర్రి, మే 28 అక్షర కలం:**

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త వినాయక్ దామోదర్ సావర్కర్ (వీర్ సావర్కర్) చూపిన అసమాన ధైర్యసాహసాలు, అచంచలమైన దేశభక్తి, సామాజిక సంస్కరణల పట్ల ఆయనకున్న శ్రద్ధ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్ ఆయన సతీమణి రాణి పివ్వాల్ కొనియాడారు. గురువారం సావర్కర్ 143వ జయంతిని పురస్కరించుకుని రాజేష్ పివ్వాల్ నివాసంలో వీర్ సావర్కర్



చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినాయక్ దామోదర్ సావర్కర్ మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలో గల భాగూర్ గ్రామంలో జన్మించాడని, పూణేలో చదువుతున్నప్పుడే మేళా అనే సంస్థను ఏర్పాటు చేసి, తర్వాత దానిని అభినవ్ భారత్ గా మార్చారని తెలిపారు. లండన్ లో బారిస్టర్ చదువుకుంటూ ఇండియా హౌస్ ద్వారా విప్లవకారులను సంఘటితం చేశారన్నారు.

## వడ్డీ వ్యాపారుల వేధింపులకు ఏఈవో బలవన్మరణం

### చిటఫండ్ ఏజెంట్లు, ప్రైవేట్ వ్యక్తుల ఒత్తిడి తట్టుకోలేక ఉరివేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. వడ్డీ వ్యాపారులు, చిటఫండ్ ఏజెంట్ల వేధింపులు తట్టుకోలేక వ్యవసాయ శాఖలో అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ ( ఏఈఓ ) గా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి బలవన్మరణానికి పాల్పడ్డారు. చిట్యాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉరుమడ్ల గ్రామానికి చెందిన గుంటోజు



బాలరాజు (38) ప్రస్తుతం కేతపల్లి మండలంలో ఏఈవోగా విధులను నిర్వహిస్తున్నారు. కొంతకాలం క్రితం తన అవసరాల నిమిత్తం కొందరు ప్రైవేట్ వ్యక్తుల వద్ద బాలరాజు డబ్బులు అప్పుగా తీసుకున్నారు. అయితే, సదరు వ్యక్తులు అధిక వడ్డీలు లెక్కిస్తూ, బాలరాజును మోసగించే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా, అతని నుంచి ముందస్తుగా ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లపై సంతకాలు తీసుకున్నారని తెలిపారు. గత కొంతకాలంగా వడ్డీ వ్యాపారులు, చిటఫండ్ ఏజెంట్లు డబ్బుల కోసం బాలరాజుపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకువస్తూ మానసికంగా వేధించసాగారు. ఈ క్రమంలోనే బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక బాలరాజు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని పేర్కొన్నారు . చివరకు తన నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ?మృతునికి భార్య పద్మ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య గుంటోజు పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 28:**

ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ ప్రాంతంలో గల మునీందర్ అండ్ బ్రోస్ ఫర్టిలైజర్స్ గోదాంను అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం దిగుమతి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాకు చెందిన ధాన్యం నిల్వ చేసేందుకు గోదాము కేటాయించడం జరిగిందని, ధాన్యం దిగుమతి వేగంగా నిర్వహించాలని, అవసరమైన మేరకు హమాలి సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలుగకుండా ధాన్యం నిల్వ చేయడం



జరుగుతుందని తెలిపారు. జూన్ 7వ తేదీ నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున, ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల మేలుకోసమే ప్రభుత్వ ఆరాటం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**అక్షర కలం సిద్దిపేట మే 28:**

వల్ల కొనుగోలు విషయంలో రైతుల మేలుకోసమే ప్రభుత్వం ఆరటపడుతుందని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. గురువారం సిద్ధన్నపేట మార్కెట్ యార్డులో గల దాన్యగారంలో వరి ధాన్యాన్ని నిల్వ చేస్తున్న సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. మండలంలోని రైస్ మిల్లర్లు వద్లు నిండిపోయినందున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సిద్దన్నపేట మార్కెట్ యార్డులో పాక్స్ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా ధాన్య గారంలో నిల్వ చేస్తుందని పేర్కొన్నారు. మండలంలో ఈసారి అధికంగా ధాన్యం పండినందున అదనంగా గోదాముల నిల్వ చేపడుతున్నట్లు రైతులకు తెలియజేశారు. కొనుగోలు సమస్యలు అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తుందన్నారు. ఇంకా అవసరమనుకుంటే నంగునూరు పాలమాకుల,గట్ల మల్యాల గ్రామాలలో గల గిడ్డంగులను కూడా వినియోగిస్తామని తెలియజేశారు. పంట దిగుబడి దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అదనపు గిడ్డంగుల సామర్థ్యాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఆడెపు లావణ్య, యువజనకాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది రాజిరెడ్డి,బాలయ్య మార్కెట్ కమిటీ సిబ్బంది రాజిరెడ్డి, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడపడానికి హరీష్ రావు లక్ష్యం



**అక్షర కలం సిద్దిపేట మే 28:**

రైతులను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష్యం అని ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ నంగునూరు మండల ఏఎంసి చైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి గత పదేళ్ల బి ఆర్ స్ పాలనలో వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వచ్చి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. నాడు రెండుసార్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు ఏనాడైనా కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలు పట్టించుకున్నారని ప్రశ్నించారు. నేడు అధికారం కోల్పోయిన తర్వాత రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ వారిని రెచ్చగొట్టడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల చిన్నకోడూరు మార్కెట్ యార్డ్ లో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా హరీష్ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనుచిత పదజాలం ఉపయోగించడం తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో హరీష్ రావును నియోజకవర్గంలో తిరగనియ్యబోమని హెచ్చరించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ రైతులను రెచ్చగొట్టేలా ధర్నాలు చేయాలని హింసాత్మక చర్యలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆయనపై రాజా ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో యువతను రెచ్చగొట్టి ఆత్మ బలిదానాలను ప్రోత్సహించారని ఆ పరిస్థితిలను కొందరు రాజకీయ లాభాల కోసం ఉపయోగించుకున్నారని విమర్శించారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కన్వీనర్ పొన్నాల రాకేష్ యూత్ కాంగ్రెస్ చిన్న కోడూరు మండలం మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతోజు వెంకటాచారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన పులి సైదులు, పాయం స్వాతి.

**అక్షర కలం / ఇల్లెందు.**



ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సంజయ్ నగర్ కు చెందిన బాలాజీ నగర్ గ్రామ పెద్దలలో ప్రముఖుడుగా కార్పెంటర్ పనిచేస్తూ ప్రతి పండుగలలోనూ గ్రామ పెద్దలతో కలిసి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలందరి మనన్నలను పొందుతున్న అనంతోజు వెంకటాచారి (52)ఆకస్మిక మరణం పట్ల ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పులి సైదులు, బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

# గుగ్గిళ్ళ ఈదమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన “చల్లా కృష్ణ..

**అక్షర కలం/ దానవాయిగూడెం..**

పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కి చెందిన గుగ్గిళ్ళ ఈదమ్మా ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు తుంభూరు దయాకర్ రెడ్డి సలహామేరకు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం టౌన్ జనరల్ సెక్రటరీ” చల్లా కృష్ణ “ మృతుల కుటుంబాన్నిలి పరామర్శించి , ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, రోజు”దశదిన కార్యక్రమానికిలి “ తమ వంతు సహాయంగా “చల్లా కృష్ణ “ 5,000/ రూపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటుంబానికిఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగంది



# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి అంతర్జాతీయ రూపురేఖలు!

## - మంత్రి పొంగులేటి ఆదేశాలతో రూపుదిద్దుకుంటున్న సమగ్ర మాస్టర్ ప్లాన్

## - చారిత్రక క్షేత్రంలో వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం క్షేత్రస్థాయి పరిశీలన

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నేలకొండపల్లి : నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూరైన సంగతి తెలిసిందే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించిన నేపథ్యంలో గురువారం వారసత్వ శాఖ ఉన్నత స్థాయి బృందం ఇక్కడ క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది.

**- డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందం**

తెలంగాణ వారసత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. మంజూరైన రూ. 2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పనపై నిపుణుల బృందం క్షేత్రస్థాయిలోనే సుదీర్ఘంగా సమీక్షించింది.



**- ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వే**

మాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని నిర్ణయించారు. దీనిద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షించనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.

**- ఆధునిక పర్యాటక వసతులు**

ఇక్కడ పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో-విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు, పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ ‘సమగ్ర నివేదిక’ ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని వారసత్వ శాఖ డైరెక్టర్ వెల్లడించారు.

# ఇల్లందులో ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు.

**అక్షర కలం / ఇల్లందు.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తి శేషులు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఇల్లందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ల మధ్య ముద్రగడ వంశి విజయలక్ష్మినగర్ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు లు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని అభినందనలు అభినందనలు తెలుపుకున్నారు.ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో బుగ్గ వాగు బ్రిడ్జి పక్కన ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ భారీ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ చందావత్ రమేష్ బాబులు మాట్లాడుతూ సినీ రంగంలో నెంబర్ వన్ స్థాయిలో ఏకచత్రాధిపత్యంగా ఏలిన ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 9 నెలలలోనే ప్రజలు



నిరాజనాలు పట్టి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టారని తెలిపారు. ఈ ఘనతను దక్కించుకున్నది దేశంలో ఒక్క ఎన్టీఅరే అని అన్నారు. సినీ ప్రముఖుడు గ ఉన్న ఎన్టీఆర్ ఆనాడు రాష్ట్రంలో అనేకసార్లు సంభవించిన కరువు కాటకాలకు,వర్షాలకు దిక్కుతోచని అనాధ స్థితిలో ఉన్న ప్రజలకు జోల పట్టి వసూలు చేసిన వస్తు సామాగ్రిని డబ్బులను పేదలకు పంచారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన ఘనత ఎన్టీఆర్దేనని అన్నారు. అప్పటివరకు దేశంలో కానీ విని ఎరుగని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసిన ఉద్దండు డు ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ దేశంలోనే పేరేన్నిక గల ఎన్నికల పార్టీగా అవతరించిందని ఎన్టీఆర్ కేంద్ర అధికార ప్రభుత్వ భాగస్వాముల పక్షాలకు చైర్మన్గా ఎన్నికయ్యారు అని తెలిపారు. లోకసభలో తెలుగుదేశం పార్టీ ప్రధాన ప్రతిపక్ష హోదాను సాధించిందన్నారు. లోకసభ స్పీకర్ గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నే ఉండటం అనేది ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ గొప్పతనమేనని తెలిపారు. ఎన్టీఆర్ 1923 మే 28వ తేదీన కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో లో జన్మించారని ఆ తర్వాత సినీ రంగంలో తిరుగులేని శక్తిగా తెలుగు ప్రజల ఆధార అభిమానులు అందుకొని నటసార్వభౌమ గుర్తింపు పొందారని 59 సంవత్సరాల వయసులో సినీ రంగం నుండి బయటికి వచ్చిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల కష్టాలను చూసి ఎంతో తపించిపోయి,29మర్చి 1982 లో తెలుగుదేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరమైన పాలన అందించి బడుగులకు రాజ్యాధికారం అందించిన నేతగా గుర్తింపు పొందారని, తెలుగోడు అంటే దేశంలోనే గుర్తింపు పొంది పాలన అందించిన మహనీయుడు అని ఇలాంటి చరిత్ర కలిగిన నాయకునికి భారతరత్న ఇచ్చి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.పేదోడికి పట్ట దన్నం పెట్టిన చరిత్ర ఎన్టీఆర్ ది అని, నేడు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీ చరిష్మా నిత్యం ప్రజల గుండెల్లో ఉందన్నారు. దేశానికి రాష్ట్రానికి ఇంత సేవ చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు, రానున్న కాలంలో తెలంగాణా రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమాని వారు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైపా బాలరాజు,శ్యామ్ తివారీ, బాబు,దగ్గుల లింగయ్య,వేల్పుల ప్రశాంతి,కంది రవి,దాసరి గోపాలకృష్ణ,వాసం వినీత్, రాజేందర్ తతిదరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి పై.. - బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కు- సిపిఎం నాయకులు- “కే నాగేశ్వరరావు, కే నరేందర్..

**అక్షర కలం/ కారేపల్లి:**

ప్రతిపక్షాలపై అందున ముఖ్యంగా కమ్యూనిస్టులపై రాజకీయ కక్ష సాధింపు తీర్చుకోవడంలో బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు నడుపుతున్నాయని, అందులో భాగమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పినరై విజయన్ విషయమే ఎందుకు ఉదాహరణ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. గురువారం కేరళ మాజీ ముఖ్యమంత్రి మరియు పొలిటి బ్యూరో సభ్యులు పినరాయి విజయన్ ఈడి,ఐటి, సిబిఐ ల సోదాలకు నిరసన కార్యక్రమం జరగగా సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకొని 10 సంవత్సరాలు కేరళ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన నాయకుడిపై అవినీతి ముద్ర వేయాలని కుట్రలో భాగంగానే సోదాలు నిర్వహించారని విమర్శించారు. గతంలోనూ అనేక ప్రతిపక్ష రాలి బాలిక రాష్ట్ర ప్రభుత్వాలపై కేసులు పెట్టి ముఖ్యమంత్రి లను సైతం జైలుకు పంపారని విడుదలైన తర్వాత నిర్దోషులుగా నిరూపించబడ్డారని అయినా ప్రతిపక్షాలను అణచడం కోసం బిజెపి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఈ విషయంలో కాంగ్రెస్ బిజెపి ఒకటిగానే వ్యవహరిస్తున్నాయని కే నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలనే అనచడం, రాజకీయంగా దెబ్బతీయడం వంటి చర్యలు మానుకోవాలని లేని యెడల ప్రజా ఉద్యమం ద్వారా ఎదుర్కొంటామని నాగేశ్వరరావు తెలిపారు. ఇలానే తన జాలని చూస్తే అణచాలని చూస్తే ప్రజా ఉద్యమాలు వస్తాయని ఆ ఉద్యమాలు లో పాలకపక్షాలుగా ఉన్న కాంగ్రెస్ బిజెపిలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు వస్తాయని విమర్శించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతుంటే ప్రజలను పక్కదారి పట్టించడం కోసం కాంగ్రెస్ బిజెపి బొమ్మకు రాజకీయాలు నడుపుతూ నీతి నిజాయితీ గల నాయకులను సైతం పంపించడానికి కృషి చేయడం దుర్మార్గమని కే నరేంద్ర విమర్శించారు. ప్రజా ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు ఎలా బతకాలో ఎలా ప్రజలతో నడుచుకోవాలి పెద్ద పెద్ద పుస్తకాలు చదవాల్సిన అవసరం లేద ని కమ్యూనిస్టు నాయకులను చూస్తే సరిపోతుంది అని తెలిపారు. కార్యక్రమం ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ముక్క సీతారాములు, పార్టీ సభ్యులు ఆర్ ఎల్ శ్రీరాములు, రాబోతు కోటయ్య, తిరపయ్య,సంపత్, కేత మల్ల సైదులు, బాబు తదితరులు పాల్గొన్నారు




# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు..

## ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఖబరస్తాన్ వద్ద నివాళు లర్పించారు.

**అక్షర కలం/ పినపాక..**

ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే బక్రీద్ పండుగను గురువారం మణుగూరు లో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.వేకువజామునే నిద్రలేచిన ముస్లిం సోదరులు నూతన వస్త్రాలు ధరించి,కళ్లకు సుర్మా, తలపై టోపీ, అత్తరు సువాస నలతో ముస్తాబై ఈద్ ఘా ప్రార్థనా స్థలం వద్దకు చేరుకునీ సామూహి కంగా ప్రత్యేక ఈద్ నమాజ్ ఆచరించారు.ఈ సందర్భంగా మత పెద్దలు ప్రవచనం చేస్తూ బక్రీద్ విశిష్టతను వివరించారు.త్యాగానికి ప్రతీకగా ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడిని దైవాజ్ఞ మేరకు బలి ఇవ్వడానికి సిద్ధపడిన ఘట్టాన్ని స్మరించుకున్నారు.పంచుకోవడం ధర్మమనిలి ఖుర్బానీ మాంసాన్ని పేదలు,బంధువులు,తమ కుటుంబం అని మూడు భాగాలుగా పంచాలని సూచించారు.ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోదరభావం,సమైక్యతా సందేశం వెల్లివిరిసింది.ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఇంటికి చేరుకున్న సోదరులను సోదరీమణులు కుటుంబ సభ్యులు ఈది (ఔదార్యం) కార్యక్రమం నిర్వహించారు.పట్టణం లోని పలువురు ప్రముఖులు,కార్మిక సంఘాల నాయకులు రాజపార్టీల నాయకులు సింగరేణి అధికారులు, ఉద్యోగులు,మిత్రులు, శ్రేయోభిలా షులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సమీపంలోని ఖబరస్తాన్ వద్దకు చేరుకుని పూర్వీకుల సమాధుల వద్ద దువా చేసి ఘనంగా నివాళుల ర్పించారు.కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,నౌజవాన్ యువకు లు,ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955